ప్రజాశక్తి
బుధవారం 25 జూన్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



'ఉపాధి' కూలీలకు బిల్లులు చెల్లించాలి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని నలదలపూరు గ్రామంలోని కలవళ్ల వెళ్లే రోడ్డులో జరుగుతున్న ఉపాధి పనులను సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పరిశీలించారు.కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు ఎంతో ఆసరాగా ఉన్న ఈ పథకానికి కేంద్రం ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. సమ్మర్ అలవెన్స్ కోత విధించడం, పనిలో మెటీరియల్ పర్సంటేజ్ పెంచటం, రెండు మాస్టర్ల విధానం అమలు చేయడం వంటివి చేస్తున్నారన్నారు. కూలీలందరూ సమైక్యంగా ఉండి పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి. జాన్ పాల్గొన్నారు.

కరేడు ప్రజల్లో కల్లోలం..!

కరేడు ప్రజల గుండెల్లో కల్లోలం అలుముకుంది..తమ పచ్చని పంటపొలాలు...ఇళ్లు...స్థలంలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.. ఇప్పటికే అనేక చోట్ల వ్యవసాయ భూములు తీసుకొని సరిగా పరిహారం ఇవ్వకపోవడంతో ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. తాజాగా కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఈనెల 22న నోటిఫికేషన్ ఇంచ్చారు. సుమారు 4,855 ఎకరాలు సేకరించనున్నారు.. తమ పంట పొలాలు ఇవ్వమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. రైతుకు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగితే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన వ్యక్తం కానుంది..

- భూసేకరణ నోటిఫికేషన్‌తో ఆగ్రహావేశాలు
-4,855 ఎకరాలు సేకరణకు సన్నాహాలు
-వ్యవసాయ భూముల్లో పరిశ్రమలా..?

ప్రజాశక్తి-కందుకూరు

ఇండో సోల్ (సోలార్) ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ కోసం రెవెన్యూ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ఫలితం ఇది. సముద్ర తీర ప్రాంతంలోని ఉలవపాడు మండలంలోని కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు 8,338ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలోనే ప్రకటించింది. అందులో భాగంగానే ఈనెల 22న 4,855 ఎకరాల భూ సేకరణకు ఐదు నోటిఫికేషన్‌ల ద్వారా భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. భూసేకరణ ఇంతటితో ఆగుతుందా 8,348 ఎకరాల్లో మిగతా భూమి సేకరించడానికి మళ్లీ నోటిఫికేషన్ జారీ చేస్తారా అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటికే జారీ చేసిన ఐదు నోటిఫికేషన్ల ప్రకారం కరేడు ప్రధాన గ్రామంతో పాటు ఆ గ్రామపంచాయతీలోని రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పెద్దపల్లిపాలెం, పాతపల్లి పాలెం, అలగాయపాలెం, వాక, కొత్త రెడ్డిపాలెం తదితర జనావాసాలకు చెందిన వ్యవసాయ భూమిని భూసేకరణ నోటిఫికేషన్‌లలో నమోదు చేశారు. వ్యవసాయ భూమితో పాటు 300 కి పైగా ఇళ్లను కూడా ప్రాజెక్టు ఏర్పాటుకు తొలగిస్తామని నోటిఫికేషన్‌లో ప్రకటించారు. తొలగింపునకు గురయ్యే ఇళ్లు ఏయే జనావాసాలలో ఉన్నాయో నోటిఫికేషన్ లో స్పష్టం చేయలేదు. కరేడు గ్రామ పంచాయతీలో 22కు పైగా జనావాసాలు ఉన్నాయి. ఈ పంచాయతీలో మత్స్యకారులు, గిరిజనల జనాభా ఎక్కువ. అర ఎకరం, ఎకరం భూకమతాలకు మాత్రమే పరిమితమైన ఈ పేదలు ప్రాథమికంగా రెక్కాడితే గాని డొక్కాడని శ్రమజీవులు. ఇళ్లతోపాటు ఊళ్లకి ఊళ్లు లేచి పోవాల్సి వస్తే బతుకుదెరువు ఎలా అనేది శ్రమజీవుల వేదన. తమ కొద్దిపాటి కమతాలు భూసేకరణలో పోతే బతుకు బండిని ఎలాగా ఈడ్చుకెళ్లాలనేది పేద రైతుల ఆవేదన. పైగా కరేడులోని వ్యవసాయ భూములు సంవత్సరానికి రెండు పంటలు పండే సస్యశ్యామలాలు. మాగాణిలో వరితో పాటు రెండో పంటగా పత్తి సాగు చేస్తారు. ఇసుక నేలల్లో వేరుశనగను సంవత్సరానికి రెండు సార్లు సాగు చేస్తారు. వేరుశనగ పొలాలకు బహిరంగ మార్కెట్లో ఎకరం ధర 25 లక్షలు రూపాయల వరకు పలుకుతుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయపు మార్కెట్ ధర 5 నుంచి 6లక్షల రూపాయలకు మించి లేదు. వాక,అలగాయపాలెం జనావాసాలకు చెందిన భూమి ధర బహిరంగ మార్కెట్లో ఎకరానికి రూ.15 నుంచి రూ.20 లక్షలు వరకు ఉంటుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో

మార్కెట్ ధర తక్కువే.ప్రభుత్వ పరిహారం చెల్లింపునకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయపు మూడేళ్ల సగటు ధరనే ప్రామాణికంగా తీసుకుంటుంది. కాబట్టి తాము తీవ్రంగా నష్టపోతామనేది పేద రైతులు, సన్నకారు, చిన్న కారు రైతుల మనోవేదన.కేంద్ర ప్రభుత్వపు 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం రిజిస్ట్రార్ కార్యాలయం మార్కెట్ ధరకు నాలుగు రెట్లకు పైగా రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ 2017లో చంద్రబాబు ప్రభుత్వం చేసిన రాష్ట్ర ప్రభుత్వ చట్టం దానికి పరోక్షంగా తూట్లుపొడిచింది. భూసేకరణకు గ్రామసభలు నిర్వహించి అత్యధిక మంది రైతుల ఆమోదం పొందాలనే కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ చట్టం ఏనాడో గండి కొట్టింది. పర్యావరణ ,సామాజిక ప్రభా వాల అంచనాల, అధ్యయనాల అవసరం లేకుండానే పరిశ్రమల ఏర్పాటుకు భూముల సేకరించొచ్చనే నిబంధనలు 2017 నాటి రాష్ట్ర రాష్ట్ర చట్టం వండి వారిచింది. ఇలాంటి పరిస్థితుల్లో కూలీలు, పేద రైతులు తమ బతుకులు ఎలా తెల్లారుతాయోనని మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

కరేడులో నిరసన తెలుపుతున్న రైతులు

దత్తపుత్రులు రాష్ట్రాన్ని తాకట్టుపెట్టేశారు..

-సూపర్ సిక్స్..సూపర్ ఫ్లాప్
-కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేస్తాం
-పిసిసి చీఫ్ వైఎస్.షర్మిల

మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : రాష్ట్రాన్ని దత్తపుత్రులు చంద్రబాబునాయుడు, జగన్‌మో హన్‌రెడ్డి, పవన్ కళ్యాణ్ తాకట్టుపెట్టారని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. ఒక్కరోజు పర్యటనలో భాగంగా మంగళవారం నెల్లూరులో పర్యటించారు. తొలుత నెల్లూరు నగరంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరా భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. ఆమె మట్లాడుతూ దేశానికి దశా దిశ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే ముడిపడి ఉందన్నారు. ప్రస్తుత బిజెపికి బాబు ,జగన్ ,పవన్ దత్తపుత్రులుగా ఉన్నారన్నారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలో ఉన్నా ,విభజన హామీలు ప్రత్యేక హోదా ఊసే లేదని ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ఆంధ్రప్రదేశ్ కు అత్యధిక మేలు జరుగుతుందన్నారు. ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీని మండల,గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లే విధంగా అందరు సమన్వయంతో కలిసి పనిచేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్‌పార్టీ బలోపేతం చేయడానికి రాష్ట్ర వ్యాపితంగా విసృత సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తు కార్యచరణపైనే దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రంలోని టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపితో మిలాఖత్ అయ్యాయన్నారు. బిజెపితో పొత్తు అక్రమంగా కొనసాగిస్తున్నారని విమర్శించారు. పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లునూ దత్త పుత్రులు మద్దతు పలికారని, ఇందులో ప్రజల ప్రయోజనం ఏ మాత్రమూ ఆలోచించలేదని విమర్శించారు. ముగ్గురు నాయకులు మోడీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పి ఆయన వద్దకు వెళ్లి మెడలు వచ్చారన్నారు. మూడు పార్టీలు ఎపిని బిజెపికి తాకట్టు పెట్టారన్నారు. బిజెపి గత 15 సంవత్సరాలుగా ఏపి ప్రజలు మోసం చేస్తూనే ఉందన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు విషయంలో ఏమాత్రమూ దృష్టిపెట్టడం లేదన్నారు. రాజధాని నిర్మాణానికి అప్పు తెస్తున్నారని, పూర్తి బాధ్యత కేంద్రానిది అనే విషయం మరిచిపోతున్నారన్నారు. రాష్ట్రానికి ఇప్పటి వరకు బిజెపి ఒక్క మేలు చేయలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ విషయంలో బిజెపి మోసం చేస్తుందని, దీనిని ఆ మూడు పార్టీలు సమర్థిస్తు న్నాయని విమర్శించారు. ఇటీవల ఏర్పాటు చేసిన సభలో గొప్పలు చెప్పుకున్నారని, రాష్ట్రానికి ఏలాంటి ప్రయోజనమూ లేదన్నారు. డబుల్ ఇంజన్, సూపర్ సిక్స్ అన్నారని, ఏమి అమలు కావడం లేదన్నారు. అన్నదాత సుఖీభవ ఒక్క రైతుకు పడలేదన్నారు. తల్లికి వందనం ప్రతి విద్యార్థికీ ఇస్తామని చెప్పారని, ఇంకా రావాల్సిఉందన్నారు. సూపర్ సిక్స్‌లో కోతలు పెట్టకొని పోతూ ఉంటే ప్రజలకు ఏం ఉపయోగమన్నారు. చంద్రబాబును ప్రశ్నిస్తే నాలుక మందం అంటున్నారని, ప్రజలని మోసం చేసేన మీ నాలుకే మందని షర్మిలా అన్నారు. సూపర్ సిక్స్ పథకం...సూపర్ ఫ్లాప్‌గా చెప్పారు. జగన్ రెడ్డి సెడ్ బాక్స్ ఎక్కి షేక్ హాండ్ ఇస్తున్నారని, కార్యకర్తలు కార్ల పడినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా ఫేక్ అనడం దారణమన్నారు. ఏ పర్యటన చేసినా బలం చూపించాలని జగన్ అనుకుంటున్నారన్నారు. ఓడిపోయాక జనంలోకి జగన్ వస్తున్నారని కేవలం ఉనికి కోల్పోతామనే భయంతోనేన్నారు. బెట్టింగ్ చేసిన వారి విగ్రహం కోసం జగన్ వెళ్లడం దారుణమన్నారు. తాము ఏ కార్యక్రమం చేసినా ప్రభుత్వం ఆంక్షలు పెడుతుందని, జగన్ తిరుగు తుంటే అనుమతి ఇస్తుందన్నారు. మానవత్వం లేదని నన్ను అనడం సరికాదన్నారు. కార్ల కింద కార్యకర్తలను తొక్కించినా పట్టించుకోని జగన్‌కు మానవత్వం లేదన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి చైర్మన్ శొంఠి నాగరాజు ,క్రీడల విభాగ చైర్మన్ కమలాకర్, ఉపాధ్యక్షుడు మార్టిన్, ఇన్‌ఛార్జ్ ఎం. గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు అడ్మిషన్లు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ పారి శ్రామిక శిక్షణ సంస్థలో 2025-2026 సంవత్సరానికి గానూ మొదటి విడత వివిధ ట్రేడుల్లో చేరగా మిగిలిన ఖాళీ సీట్లకు రెండో విడత ప్రవేశాల కోసం ఆన్ లైన్ ద్వారా (వెబ్ సైట్) దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎం.వి. నాగేశ్వరరావు ప్రకటన లో తెలిపారు వివరాలకు :9704018584 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

నేడు సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిపిఎం ఆధ్వర్యంలో 50ఏళ్ల ఏమర్జెన్సీ నాడు-నేడుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం 5గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ ఫంక్షన్ హాల్లో సదస్సు జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు వర్క్‌షాపు

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం ఆధ్వర్యంలో నేడు పట్టణ ప్రాంతాల కార్యకర్తల వర్క్‌షాపు జరుగుతుందని పట్టణ నివాస ప్రాంతాల కమిటీ కన్వీనర్ మాదాల వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10గంటలకు డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే వర్క్‌షాపునకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు హాజరవుతారని నెల్లూరు నగర కార్పొరేషన్, జిల్లాలోని మున్సిపాల్టీల పరిధిలోని కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

మహిళలు, బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే సహించం..

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ప్రజాశక్తి -నెల్లూరు

మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. మంగళవారం ఆమె ఇటీవల ఇందుకూరుపేట మండలం, కుడితిపాలెం కాకర్ల దిబ్బలో బాలికపై అమానుషంగా వాతలు పెట్టారు. కనుపర్తిపాడు వద్ద ఎనిమిదేళ్ల బాలికపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిమిత్తం వచ్చారు. స్థానిక అపోలో హాస్పిటల్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బాధితులను పరామర్శించారు. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్న వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేశారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.బాలికను చిత్రహింసలకు గురిచేసిన కేసులో నిందితుల్లో నలుగురిని గుర్తించి అరెస్టు చేసినట్లు తెలిపారు.కనుపర్తిపాడులో జరిగిన అఘాయిత్యానికి సంబంధించి నిందితుడిని తక్షణమే పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఆ విషయంలో చిన్నారి బాలిక చూపిన తెగువ అభినందనీయమని తెలిపారు. చిన్నప్పటినుండే చిన్నపిల్లలకు బాడ్ టచ్ ,గుడ్ టచ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకూరుపేటలో జరిగిన ఘటనపై బాధితురాలు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి తెలిపినట్లు చెప్పారు. ఆమె వెంట ఐ సి డి ఎస్ పి డి హే నా సుజనా ,అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న రాయపాటి శైలజ

పారశాలలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు హాజరైన విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ఉపాధ్యాయులని ఆయన ఆదేశించారు టెక్స్ పుస్తకాలు తోటి యూనిఫారాలు బూట్లు పాఠశాలలో నిలవ ఉండడం పై ఆయన ఉపాధ్యాయుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రారంభమై ఎన్ని రోజులు గడుస్తున్నా పుస్తకాలు ఎందుకు పంపిణీ చేయలేదని నిలదీశారు.మండల విద్యాశాఖ అధికారి గోవర్ధన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఎంఎల్ఎ ఇంటూరిని సత్కరిస్తున్న రైతు

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న రైతు సమస్యకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పరిష్కారం చూపారు. దీంతో రైతు మంగళవారం ఇంటూరిని కందుకూరు టిడిపి కార్యాలయంలో సత్కరించారు. కొండముడుసుపాలెం గ్రామానికి చెందిన రైతు కనపర్తి నరసింహం భూమి సమస్య గత 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వాలు మారినా సమస్యకు పరిష్కారం దొరకలేదు. గ్రామస్తులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసు కురాగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధి కారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారమైంది. మంగళవారం నరసింహం ఎంఎల్ఎకు గొర్రెపిల్లను బహూకరించి, కంబళి కప్పి ఘనంగా సన్మానించారు.

నోట్ పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు కందుకూరు మండల విద్యాశాఖ అధికారులు బి. అజయ్ బాబు కె సుబ్బారెడ్డి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మదన గోపాలపురంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు 400 నోట్స్‌లు, రెండు ఎస్ ట్రైప్ కుర్చీలు పాఠశాలకు బహుమతిగా అందజేశారు. మదనగోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్రా రామయ్య, సహోపాధ్యాయుడైనటువంటి శంకరయ్య మాచవరం కాంప్లెక్స్ చైర్మన్ శ్రీను, అబ్దుల్లా, మోహన్, బాబ్జి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వే పూర్తి చేయాలి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నగర పాలక సంస్థ పరిధిలో టాక్స్ రివిజన్ సర్వేను ఈనెల 29వ తేదీ నాటికి నగరవ్యాప్తంగా పూర్తి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ రెవెన్యూ అధికారులు, వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉత్తర్వుల మేరకు ప్రతి అడ్మిన్ కార్యదర్శి సచివాలయ ఇతర కార్యదర్శులను సమన్వయం చేసుకుని ఇంటింటి ట్యాక్స్ రివిజన్ సర్వేను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రౌడీయిజంతో రాజకీయాలు చేయలేరు..

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : వైసిపి రౌడీయిజంతో రాజకీయాలు చేయలేదని, తీరు మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. మాగుంట లేఔట్ జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన వైఖరితో ప్రజలకు సమాజానికి ఏ విధమైన సందేశమిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగిపోయారని గుర్తు చేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నేతలు లాయర్ శ్రీరామ్, కాకు మురళి రెడ్డి, నూనె రిషికేష్ యాదవ్, వీర మహిళలు పాల్గొన్నారు.

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి -నెల్లూరు

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని ఐద్వా నేతలు కోరారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పొదుపు మహిళల ఆర్థిక అభివృద్ధిపై బుధవారం నగరంలోని టౌన్ హాలు రీడింగ్ రూమ్‌లో అవగామన సదస్సు నిర్వహించారు.ఈ సద స్సులో కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ పాల్గొన్ని బ్యాంకు రుణాలను ఎలా ఆర్థికాభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలనేదానిపై వివరించారు. కెనరా బ్యాంకు పొదుపు మహిళలకు వర్తింపజేస్తున్న పథకాలను తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి శివకుమారి. షేక్ మస్తాన్‌బిలు మాట్లాడుతూ పొదుపు గ్రూపులు 1990 సంవత్సరం నుంచి జిల్లాలో ఉన్నాయన్నారు. ఆయా గ్రూపులను అప్పటి నుంచి కొన సాగిస్తున్నారన్నారు. అయితే ఆర్థికంగా అభివద్ధి చెందింది లేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వ నేతలు తాము అధికారంలోకి వస్తే రుణమాఫీ చేస్తామని, సున్నా వడ్డీలకే రుణాలు ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు తీసుకున్నదాఖలాలు లేవన్నారు. పొదుపు మహిళలు నివసించే ప్రాంతాలలో స్థానికంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి మహిళ లకు ఉపాధి కల్పించాలని కోరారు. ఐద్వా కందుకూరు పట్టణ కార్యదర్శి. షేక్ మున్వర్ సుల్తానా మాట్లాడుతూ పొదుపు గ్రూపు మహిళలను రాజకీయాల కతీతంగా చూడాలన్నారు. ఐద్వా రూరల్ కార్యదర్శి షేక్ షాహినావేగం నగర అధ్యక్షురాలు ఎన్ వి సుబ్బ మ్మ మాట్లాడుతూ పొదుపు మహిళలు బ్యాంకుల నుండి తీసుకునే రుణాలువారి కుటుంబాల అవసరాలకే సరిపోతున్నాయన్నారు. పొదుపు మహిళల అంతర్గ త రుణాలకు ఉపయోగిం చుకోవడానికి బ్యాంక్ అధికారులు సహకరించడం లేదన్నారు. అందువల్ల పొదుపు మహిళలు బయట అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. సకాలంలో చెల్లించకపోతే మహిళలను అవమానక రంగా మాట్లాడు తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు సహకరించాలని కోరారు. మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు షేక్ .శంషాబాద్. యం ప్రమీల. ఐద్వా సీనియర్ నాయకురాలు అరిగెల రామమ్మ, షేక్ జాకిర ,షేక్ మహమ్మద్, పొదుపు మహిళలు పాల్గొన్నారు

మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్

బాలికను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

గిరిజన బాలికకు 'విపిఆర్' చేయూత..!

చివరి వరకు వేమిరెడ్డి దంపతులు తోడు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు రాజకీయాల్లో కొత్త ఒరవడి సృష్టిస్తున్నారు... ఓట్లు, సీట్లు..నోట్ల..కు భిన్నంగా స్పందిస్తున్నారు. ఇప్పటికే సామాజిక కార్యక్రమాల్లో ముందున్న వారు.. మత బాధ్యతలను మరింతగా పెంచుకుంటున్నారు. జిల్లాలో ప్రత్యేక ఒరవడి సృష్టిస్తున్నారు. ఉచిత విద్య, వైద్యం అదించడంతోపాటు వికలాంగులకు వెయ్యి ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు.గుడ్డివారికి అపరేషన్లు చేయించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కోవూరు నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా తానున్నానంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముందుకు రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు. ఇటీవల ఇందుకూరుపేట మండలంలో కుడితిపాలెం గ్రామం కాకర్లదిబ్బలో గ్రామంలో అశాస్త్రీయంగా వ్యవహరించి, ఓ గిరిజన బాలిక చెంచమ్మను చిత్రహింసలు పెట్టారు. మానవత్వం మంటగలిచేలా కొందరు వ్యక్తులు ప్రవర్తించారు. విషయం తెలిసిన వెంటనే ఎంఎల్ఎ ఆదేశాలతో చిత్రహింసలకు పాల్పడిన వ్యక్తులపై కేసు పెట్టి, అరెస్ట్ చేశారు. ఇంతటితో రాజకీయ నాయకురాలు పని అయిపొందని భావించలేదు. తన భర్తతో మాట్లాడి విపిఆర్ ఫౌండేషన్ తరపున ఆ బాలికను హక్కున చేర్చుకున్నారు. గిరిజన బాలిక ఆలనా,పాలనా చివరి వరకు తాము చూసుకుంటామని చెప్పడం గొప్ప విషయం. ఈ సంఘనటతో వేమిరెడ్డి దంపతలను జిల్లా వ్యాపితంగా ప్రజలు అభినందస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : ముందు వెళ్తున్న పొగాకుబేళ్ల ట్రాక్టర్‌ను వెనుక నుండి వేగంగా వస్తున్న కారు ఢీ కొట్టడంతో ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మతి చెందిన సంఘటన మండలంలోని పోకూరు సమీపంలో నేషనల్ హైవేలో సోమారం తెల్లవారుజామున జరిగింది. ఈ ఘటనలో లింగసముద్రం మండలం మొగిలిచెర్ల ఆదిఆంధ్ర కాలనీకి చెందిన రైతు స్వర్ణ చిన్నయ్య (44) అక్కడికక్కడే మతి చెందాడు. ఎఎస్ఐ బ్రహయ్య తెలిపిన కథనం ప్రకారం స్వర్ణ చిన్నయ్య సోమవారం తెల్లవారు జామున 4 గంటలు సమయంలో మొగిలిచెర్ల నుండి కందుకూరు కు పొగాకు బోర్డుకు పొగాకు బేళ్లను తీసుకెళ్తుండగా అదే సమయంలో అనంతపురం జిల్లా కదిరి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న కారు వేగంగా వస్తూ ముందు వెళ్తున్న పొగాకుబేళ్ల ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. దీంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఆ ప్రమాదంలో చిన్నయ్య అక్కడకక్కడే మతి చెందాడు. పొగాకుబేళ్లపై కూర్చొని ఉన్న మతుడు చిన్నయ్య కుమారుడు హోసన్న ప్రమాదాన్ని గుర్తించి పొగాకు బేళ్లపై నుండి ఎగిరిదూకి ప్రాణాలతో

బయటపడ్డాడు. కారులో ఉన్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసు కున్న వలేటివారిపాలెం ఎఎస్ఐ పి. భ్రహ్మయ్య సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి మతదేహన్ని పోస్టుమార్టం నిమ్మితం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మతదేహన్ని కుటుంభ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

విద్యార్థుల తల్లిదండ్రులు నిరసన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రం పంచాయతీ పరిధిలోని వినాయక సెంటర్‌లోని అంబేద్కర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల హరిజనవాడలోని 3, 4, 5 తరగతులను తొలగించడంపై ఆయా తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (నిన్న) సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, డిఇఒ కార్యాలయంలోకి వెళ్లి 3, 4, 5 తరగతులను యథాతథంగా కొనసాగించాలని, తమ ఆవేదనను తెలియజేశామని తెలిపారు. మంగళవారం ఇక్కడ స్కూల్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. తాము అత్యంత పేద కుటుంబాలకు చెందిన వారమని, తాము నిద్రలేస్తే వ్యవసాయ పనులు, ఉపాధి పనులకు వేరే గ్రామాలకు, భృతి కోసం వెళుతూ ఉంటామని, తమకు అందుబాటులో స్కూల్లో పిల్లలు ఉంటే ఎలాంటి బాధ భయం ఉండదన్నారు. అలా కాకుండా రోడ్డు దాటి సుమారు 500 మీటర్లలో ఉన్న పాఠశాలకు తమ బిడ్డలు వెళ్ళినప్పుడు జరగరానిది ఏమైనా జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ విషయాన్ని కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకొని ఇలాంటి నిర్ణయాలను వెనక్కు తీసుకోవాలని, అంబేద్కర్ కాలనీ వాసులపై సహృదయ భావంతో తమ పాఠశాల తరగతులను కొనసాగించాలని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నిరసనలో విద్యార్థుల తల్లిదండ్రులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతునక్న దృశ్యం

ఆరిఫ్ మృతి తీరని లోటు

ప్రజాశక్తి-కందుకూరు : సయ్యద్ ఆరిఫ్ ఉద్దిన్ మరణం తీరని లోటని పలువురు చెప్పారు. సమైక్యాంధ్ర ఉద్యమంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందల చేపట్టిన వివిధ రకాల ఉద్యమ కార్యక్రమాల్లో కేసీఆర్ వేష ధారణలో సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆకట్టుకున్నారు. హిందూ - ముస్లిం బాయ్ బాయ్ అనే మంచి వ్యక్తి మరణించడం బాధాకరమని పలువురు సంతాపం ప్రకటించారు.

గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలి

నెల్లూరు కార్పొరేషన్ : గిరిజనులను ఓటు బ్యాంకు గా వినియోగించుకుంటున్న ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రాతినిధ్యం మాత్రం కల్పించడం లేదని రాష్ట్ర ఎస్టి కమిషన మాజీ సభ్యులు.శంకర్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు అంబేద్కర్ భవన్లో ఆయన మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.జిల్లాలను యూనిట్ గా తీసుకొని గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎన్నికల కమిషన్ ని కోరుతున్నామన్నారు. గడ్డం అనూప్, ప్రసన్న, శివకుమార్, సునీల్ ఉన్నారు.

రేషన్ డీలర్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని శాఖవరం రేషన్ డీలర్ వడ్లమూడి వెంకట్రావుతో పాటు పలువురు టిడిపి నాయకులు పల్లపోతు దేశంగరావు, కాటా జనార్ధన్, వడ్లమూడి వెంకటేశ్వర్లు తనపై దాడి చేసేందుకు ప్రయత్నిం చినట్లు ఆ గ్రామ సచివాలయం విఆర్ఒ రావులపల్లి కవితలక్ష్మి మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజతో పాటు స్థానిక తహసీల్దార్ నయీం అహ్మద్‌కు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విఆర్ఒ కవితలక్ష్మి తెలిపింది. రేషన్ డీలర్ వెంకట్రావు అదే గ్రామానికి చెందిన వడ్లమూడి బాలకష్ణ అనే వ్యక్తికి కొత్త రైస్ కార్డుకు దరఖాస్తు చేశాడని, బాలకష్ణ ఇన్ కంటాక్స్ చెల్లిస్తునందున తన లాగిన్ లో రిజెక్ట్ అయిందని విఆర్ఒలో ఆ ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో తనపై వాగ్వివాదానికి దిగి దాడి చేసేందుకు ప్రయత్నించిన డీలర్ వెంకట్రావు, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విఆర్ఒ కవితలక్ష్మి పిర్యాదులో పేర్కొంది.

పలుచోట్ల 'పొలం బడి'

గుడ్లూరు : గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం ఆర్‌బికె పరిధిలోని కొత్తపేట , గుడ్లూరు- 2 రైతు సేవా కేంద్రాల పరిదిలోని మొగుళ్ళూరు గ్రామంలో మండల వ్యవ సాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన మంగళవారం పొలం బడి జరిగింది.రైతులకు సూచనలు చేశారు. గ్రామ నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు సుధారాణి, సౌభాగ్యవతి ఉన్నారు.

వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలంలోని చుండి , అయ్యవారిపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి శేషారెడ్డి మాట్లాడారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కావలి

స్థాపించిన ద్వితీయ సంవత్సరంలోనే డి.బి.ఎస్. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపై డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలకు అనుబంధంగా 2022లో డిబిఎస్ పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించడం జరిగినది, మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలవగా ఈ ఫలితాల్లో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరిచారన్నారు. విభాగాల వారిగా ట్రిపుల్ ఈ విభాగం నుండి 8.75 జిపిఎతో ఎస్.అజయ్ కుమార్ అనే విద్యార్థి ముందంజలో నిలవగా, ఈసిఇ విభాగం నుండి 9.57 జిపిఎతో ఎం.ఏ.చేతన్ కుమార్ అనే విద్యార్థి మొదటి స్థానంలోను, బి.వి.ఫణికుమార్ 9.55 జిపిఎతో ద్వితీయ స్థానం లోను, కె.తరుణ్ కుమార్ 9.38 జిపిఎతో తృతీయ స్థానంలోను, సివిల్ విభాగం నుండి 8.55 జిపిఎతో ఎ.సుమంత్ అనే విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. మంచి ఫలితాలు కళాశాలకు సాధించి పెట్టిన విద్యార్థులను అభినందించారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు కూడా నూరు శాతం ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పని చేస్తూ, వారికి ద్వితీయ సంవత్సరం నుండి ఉద్యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేసారు. అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, పరీక్ష విభాగ అధిపతి ఎన్.వెంకటకిషోర్ ఇతర విభాగాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణులు రక్తహీనతను అధిగమించాలి

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో మంగళవారం కావలి అరుంధతీయపాలెంలోని ఒకటి, రెండు బిట్లలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మహిళలకు, గర్భిణులకు, బాలింతలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కావలి రాజీవ్ నగర్ పి.హెచ్.సి వైద్యులు డాక్టర్ మేఘనాద్ చౌదరి వైద్య పరీక్షలు నిర్వహించి, తదుపరి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పి.హెచ్.సి కమ్యూనిటీ ఆర్గనైజర్ సునీత, ఎ.ఎన్.ఎం. సోనియా, ఆశా కార్యకర్త సౌందర్య, వార్డు మహిళా సంక్షేమ కార్యదర్శులు బింధు, దివ్య, అంగన్‌వాడీ టీచర్లు విజయలత, విజయకుమారి, గర్భిణులు, బాలింతలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని నిడుముసలి గ్రామంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆపరేషన్ నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ వైద్యులు రమేష్ మాట్లాడుతూ పేదలకు ఎల్లప్పుడూ వాసన్ ఐ కేర్ అండగా ఉంటుందని సుమారు వంద మందికి పైగా గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన దువ్వూరు మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జెండాను ఎగురవేయాలి

ప్రజాశక్తి-జలదంకి : మాదిగల ఆత్మగౌరవ పతాకమైన ఎంఆర్‌పిఎస్ జెండా పండుగను మాదిగలు ఘనంగా జరుపుకోవాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచపాతల వెంకటేశ్వర్లు మాదిగ పేర్కొన్నారు. మండలంలోని తాగేటివారిపాలెంలో మంగళవారం స్థానిక సర్పంచ్, ఎంఆర్‌పిఎస్ మండల కోఇన్‌ఛార్జ్ మంగళ తిరుమల మాదిగ అధ్యక్షతన ప్రతి మాదిగ పల్లెలో ఎంఆర్‌పిఎస్ జెండా రెపరెపలాడాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాదిగ తో పాటు, మహిళా ఇన్చార్జి గ్యార జానకి మాలలు మాట్లాడుతూ జులై 7వ తేదీన ప్రతి మాదిగ పల్లెలో ఎంఆర్‌పిఎస్ జెండా రెపరెపలాడాలని పేర్కొన్నారు. అభినవ అంబేద్కర్ మహా జననేత పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు మూడు దశాబ్దాలు పూర్తి చేసుకుని 31వ వసంతంలోకి ప్రవేశిస్తున్న ఎంఆర్‌పిఎస్ ఉద్యమానికి నాందిగా మాదిగల ఆత్మగౌరవమైన ఎంఆర్‌పిఎస్ జెండా ప్రతి మాదిగ పల్లెలో రెపరెపలాడాలని పేర్కొన్నారన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి మంద వెంకటేశ్వరరావు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల కోఇన్‌ఛార్జ్ కాచర్ల తిరుపాల్ మాదిగ, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు చెరుకూరి వెంకటేష్ మాదిగ, పందిటి శివప్రసాద్ మాదిగ, దేవరపల్లి మాధవ మాదిగ, పందిటి ప్రవీణ్ మాదిగ, గోచిపాత్ర మాధవ మాదిగ, వెంకటరమణ మాదిగ, పాజర్ల శ్రీనివాసులు తదితరులున్నారు.

దిలీప్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : "మీ కోసం" స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి పుట్టినరోజు వేడుకలను మంగళవారం కావలి కచ్చేరిమిట్టలోని సంస్థ కార్యాలయంలో కోఆర్డినేటర్ డానియల్ బాబ్జి ఆధ్వర్యంలో బంధువులు, స్నేహితులు, బ్లెస్స్ హోమ్ పిల్లలు, ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, పొట్లపాటి థామస్, ప్రసన్న, ఎం.ఎ.రవికుమార్, మారుతి, శ్రీనివాసులు, సునీల్ కుమార్, శివకుమార్, ఏగురి దాసు, శరత్, శైలజ జెర్మియా, జ్యోతిక, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని రామస్వామిపల్లి గ్రామ పంట పొలాల్లో పేకాట ఆడుతున్న సమాచారంతో మంగళవారం ఆత్మకూరు ఎస్ఐ జిలానీ వారి సిబ్బందితో దాడులను నిర్వహించి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి రూ.20,500 నగదు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

గుడిని కాపాడాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి: రాయలనాటి చరిత్ర కలిగిన రంగనాయకుల గుడి అసాంఘిక కార్యకలాపాల నుండి కాపాడాలని పట్టణ ఆలయాల ఉత్సవాల కమిటీ సభ్యులు పురావస్తు శాఖ అధికారులకు విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ సందర్శనకు వచ్చిన అమరావతి ఆర్కియాలజిస్ట్ సూపరెండింగ్ ఇన్‌స్పెక్టర్ ఎఎస్ఐ డాక్టర్ డి.ఎన్ బోయి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ ఎం.సాంబశివకుమార్, ఆర్కాలజిస్ట్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ.ప్రవీణ్ కుమార్, ఒంగోలు పురావస్తు శాఖ అధికారి యశ్వంత్ రెడ్డితో వారు మాట్లాడుతూ ఈ ఆలయాన్ని పురావస్తు శాఖ నుండి దేవాదాయ శాఖకు అనుమతిస్తే దేవుని కైంకర్యాలు చేపట్టేందుకు చర్యలు చేపడతామన్నారు. స్పందించిన అధికారులు ఉన్నతాధికారులకు విషయంను తెలియపరచి నివేదిక రూపంలో అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సభ్యులు ఆనందం వ్యక్తం చేసి వచ్చిన అధికారులకు అభినందనలు తెలిపారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని గణేశ్వరాపురం, తూర్పు రొంపిదొడ్ల రైతు సేవా కేంద్రం పరిధిలో మాగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి నాగల్ల సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం, కలుపు నివారణ చర్యలు రైతులకు వివరించారు. డ్రిప్, స్ప్రింక్లర్ సేద్యానికి సంబంధించిన పరికరాలను సబ్సిడీ ద్వారా అందిస్తున్నట్టు తెలియజేశారు. కార్యక్రమంలో విఎఎలు శిరీష, పవన్ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని లింగంగుంట, మంచాలపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంను మండల వ్యవసాయ అధికారి ఇ.శైలజా కుమారి నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.కృష్ణవేణి, లింగంగుంట అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.నాగేంద్ర, మంచాలపల్లి ఉద్యానవన సహాయకురాలు షేక్.మైమున్నిసా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- సంగం : తరుణవాయి, పడమటిపాలెం రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి కార్తీక్, టిడిపి మండల కన్వీనర్ బాణా శ్రీనివాసరెడ్డి, ఎఇఒ ఆసిమా, విఐఎలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని అప్పసముద్రం, నేలటూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ఇన్‌ఛార్జి మండల వ్యవసాయ అధికారి పి.విజయభాస్కర్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ వినోద్, విఎఎ స్రవంతి, యుహెచ్ఎ శేఖర్ రైతులు పాల్గొన్నారు.

గదుల్లేక విద్యార్థుల ఇక్కట్లు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

విద్యార్థులకు పాఠశాలల్లో అన్ని వసతులు సక్రమంగా ఉంటే పిల్లలకు విద్యా విజ్ఞానం అలవర్చుకోవడం సులభం అవుతుంది. కానీ ఇందుకూరుపేట మండలంలోని నరసాపురం గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయి. తరగతి గదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చెందిన పాఠశాల గతంలో ఒకటి రెండు తరగతులు మాత్రమే ఉండేవి అయితే ఇప్పుడు ఐదవ తరగతి వరకు ఏర్పాటు చేయడంతో పిల్లలు పాఠశాలలో గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని తరగతులను టీచర్లు వరండాలో కూర్చోబెట్టి పాఠ్యాంశాలు బోధించవలసిన పరిస్థితి, ఒకే గదిని రెండు క్లాసులకు విభజన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే పాఠశాలలో ఏర్పాటు చేసిన వంటగదిని కూడా పిల్లల కోసం ఉపయోగించవలసిన పరిస్థితి వాటిల్లింది. 90మంది విద్యార్థులను కలిగిన నరసాపురం మోడల్ ప్రైమరీ స్కూల్లో రూములు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్నట్లు అటు పిల్లల తల్లిదండ్రులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా స్కూల్లో పిల్లలకు పాఠ్యాంశాలు బోధించే టీచర్లు ఉన్నప్పటికీ వసతులు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేటు స్కూల్లో చదివే తమ పిల్లలను గవర్నమెంట్ ప్రైమరీ పాఠశాలలో విద్య బాగుందని చేర్పించగా ఇటు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయివేట్ స్కూల్స్ బాట పట్టిస్తున్నారు. స్థానిక ఎంఎల్ఎ, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని నరసాపురం మోడల్ ప్రైమరీ స్కూలుకు సహాయం చేసి గదుల నిర్మాణం కోసం కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ రెడ్డి కోరారు. పాఠశాల రోడ్డుకి పక్కనే ఉండడంతో పిల్లలను వరండాలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నప్పుడు వాహనాల శబ్దంతో ఎంతో ఇబ్బంది పడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోరారు.

పాఠశాల వరండాలోనే విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు

గదులు లేక కష్టతరమైన బోధన

సనుమూరు సురేఖ, పాఠశాల కమిటీ చైర్మన్

గతంలో పిల్లలు రెండు తరగతులు వారే కాబట్టి పిల్లలకు పాఠశాల ఎంతో బాగుండేది. ప్రతిభావంతమైన ఉపాధ్యాయులున్న గదులు లేక విద్యార్థులకు బోధన కష్టతరమవుతుంది. అదేవిధంగా పిల్లలు ఆడుకునేందుకు కనీస స్థలం కూడా లేక పిల్లలు ఆడుకోలేకపోతున్నారు. స్థానిక ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవితకు బాటలు వేయాలని కోరుతున్నాము.

వరండాలోనే చదువులు..

ఎందేటి ఝాన్సీ, విద్యార్థిని తల్లి

పిల్లలకు గదులు లేక వరండాలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా 90 మంది పిల్లలకు గాను ఒకటే బాత్రూమ్‌ను వినియోగించవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఆ పాఠశాలకు కావాల్సిన తరగతి గదులను పెంచాలని కోరుకుంటున్నాము.

గదులు లేక అవస్థలు.. వాస్తవమే..

రామ్మోహన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు

విద్యార్థులు గదులు లేక అవస్థలు పడుతున్నారు మాట వాస్తవమే. గతంలో రెండు తరగతులకే పరిమితమైన పాఠశాల నేడు అయిదు తరగతుల వరకు ఉన్నది. అయితే మొత్తం 90 మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు గదుల కొరత తీర్చేందుకు ప్రతిపాదనలు పెట్టి ఉన్నాము.

చలివేంద్రం వద్ద నీరు తాగుతున్న విద్యార్థులు

కొనసాగుతున్న చలివేంద్రం

ప్రజాశక్తి-కావలి

కావలి తుమ్మలపెంట బస్టాండ్ సెంటర్లోని మున్సిపల్ వేజిటబుల్ మార్కెట్ పక్కన అభ్యుదయ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చల్లని మినరల్ వాటర్ చలివేంద్రం గత 89 రోజులుగా, వేసవిలో గొంతెండుతోన్న ప్రజలకు దాహార్తి తీరుస్తోంది. గత 3 నెలలుగా ఈ చలివేంద్రాన్ని దాతల సహకారంతో ట్రస్ట్ నిర్వాహకులు పఠాన్ ఖాదర్ బాషా నిర్వహిస్తూ ఉండటంతో ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. మంగళవారం ఈ చలివేంద్రానికి కావలి ఎపిఎస్ ఆర్‌టిసిలో ఎడిసిగా పనిచేస్తున్న డాకారపు రవి ప్రకాష్ మినరల్ వాటర్‌ను దానం చేశారని నిర్వాహకులు ఖాదర్ బాషా తెలియజేశారు. ఈ చలివేంద్రం వద్దకు పాఠశాల విద్యార్థులు, ప్రయాణికులు, మార్కెట్‌కు వచ్చిన పౌరులు వచ్చి నీళ్ళ త్రాగి వెళ తున్నారు. వేసవి ఉన్నంత వరకు చలివేంద్రాన్ని నడుపుతామని నిర్వాహకులు చెబుతున్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన 'ఆవుల'

ప్రజాశక్తి-వరికుంటపాడు

అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఆవుల అరుణ మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి దిగ్విజయంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కలవటం జరిగిందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు అశోక్, మురళీకృష్ణ, సయింలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు అందరూ ఎంతో నిబద్ధతతో అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని, వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అశోక్‌కు సన్మానం చేస్తున్న సందర్భంలో విద్యార్థులు ఉద్వేగాన్ని ఆపుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయురాలు అరుణ, గ్రామానికి చెందిన రాజేంద్రకుమార్, సుబ్బయ్య, ఉపాధ్యాయులు డి.వి.రమణయ్య, మల్లికార్జున స్వామి, పెంచలరావు, బాలాజీ, తిరుపాలు, రహీమ, శ్రీనివాసులు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' కార్యాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-సంగం : సంగంలోని ఉపాధిహామీ పథకం కార్యాలయాన్ని ఉపాధి హామీ ఎపిడి ప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 13వేల మందికి పైగా ఉపాధి కూలీలు పనిచేస్తున్నారని తెలియజేశారు. కూలీల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆ దిశగా సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

బ్రోచర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర దివ్యాంగుల పారా క్రీడలు చైతన్య యాత్ర సందర్భంగా జిల్లా దివ్యాంగుల పారా స్పోర్ట్స్ అధ్యక్షులు టీసీ మాల్యాద్రి నాయుడు, కార్యదర్శి కటారి యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ, స్థాయిలో దివ్యాంగులకు జరుగ బోవు దువ్యాంగుల క్రీడా చైతన్య యాత్ర మార్గ మధ్యంలో కావలి రెవెన్యూ డివిజినల్ ఆఫీసులో ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణ ద్వారా బ్రోచర్లను ఆవిష్కరించారు. దివ్యాంగులు అన్ని విభాగాల్లో, కృషి, పట్టుదలతో విజయం సాధించాలని, ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్. బాషా, మీ కోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, విశ్రాంత ఉప తహశీల్దార్ మొఘల్ శిరాజ్ బేగ్, రత్నమ్మ ఫౌండేషన్ ప్రసాద్ రావు, సంయుక్త సేవా సంస్థ, సురేంద్ర, రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవి ప్రకాష్, జాగో జమీర్, జెవివి కార్యదర్శి గాదిరెడ్డి హరినాద్, శ్రీనివాసులు, మండవ వెంకట రమణయ్య, రామస్వామి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పంట కాలువలు, ప్రధాన చెరువు ఆక్రమణలకు గురయ్యాయని రైతుల ఫిర్యాదు మేరకు లోకాయుక్త ఆదేశాలతో ప్రత్యేక అధికారుల బృందం మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని పంట కాలువలు, చెరువును పరిశీలించారు. పట్టణంలోని చెరువు పరిధిలోని పంట కాలవలు, చెరువు ఆక్రమణలకు గురి కావడంతో తమ పొలాలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఆత్మకూరుకు చెందిన రైతులు, రైతు నాయకులు లోకాయుక్తకు ఇచ్చిన ఫిర్యాదుతో దానిపై ప్రత్యేక నివేదిక ఇవ్వమని ఇరిగేషన్ అధికారులకు లోకాయుక్త ఆదేశాలు ఇచ్చారు. దాంతో తిరుపతి నుండి వచ్చిన ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్, నెల్లూరు సూపరింటెండెంట్ ఇంజనీర్ దేశ్ నాయక్, ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి, ఆత్మకూరు తహశీల్దార్ పద్మజాకుమారి ప్రత్యేక బృందంగా ఈ పరిశీలన చేపట్టారు. పట్టణంలోని స్పార్క్ సిటీ ప్రాంతం నుండి చెరువు వరకు కాలువలను, అలుగులను, ఆత్మకూరు చెరువును బృందం పరిశీలించారు. కార్యక్రమంలో వీరితోపాటు ఇరిగేషన్, రెవెన్యూ శాఖకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ బృందం ప్రత్యేక అధికారి చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు సాగునీటి పరిధిలో సాగునీటి కాలువలు ఆక్రమణలకు గురయ్యాయని, వీటివల్ల తమ పంటలకు సాగునీరు ఇబ్బందికరంగా ఉందని ఇచ్చిన ఫిర్యాదుతో లోకాయుక్త ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఈ పరిశీలన చేసామని వీటి వివరాలను లోకాయుక్తకు అందిస్తామని తెలిపారు. వారి ఆదేశానుసారం తదుపరి చర్యలు చేపడతామని వారు తెలిపారు. ఈ బృందం స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ, ఎస్ కొండయ్య, తదితరులు ఉన్నారు.

ఆక్రమణలు పరిశీలిస్తున్న అధికారుల బృందం

సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కావలి డివిజన్‌లోని సర్వేయర్లు మంగళవారం కావలి ఆర్.డి.ఒ. కార్యాలయం ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గం నిర్దేశించిన సూచనల ప్రకారం గ్రామ సర్వేయర్లు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలు అయిన జనరల్ ట్రాన్స్‌ఫర్‌లో సొంత మండలం నిబంధన, రేషనలైజేషన్ ప్రక్రియలో మిగులు సిబ్బంది భవిష్యత్ ప్రశ్నార్థకం, రీసర్వేలో టెక్నికల్ వర్క్ చేస్తున్నందున టెక్నికల్ పేస్కేల్, ఇంటర్ డిస్ట్రిక్ట్ ట్రాన్స్ఫర్, టిఎ, డిఎ బిల్స్ క్లియరెన్స్, వంటి సమస్యలపై గత శనివారం నుండి పెన్‌డౌన్ ద్వారా శాంతియుత నిరసన తెలియ చేస్తున్న విషయం తెలుపుతూ, అలాగే రేపటి నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఉన్న గ్రామ సర్వేయర్లు అందరూ క్యాజువల్ లీవ్ పెట్టుకుని, రేపటి నుండి రిలే నిరహార దీక్షకు విజయవాడలో హాజరవుతున్నారని తెలుపుతూ రేప్రజెంటేషన్ నీ ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం - నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మనంద, కావలి ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణకు, కావలి డివిజనల్ సర్వేయర్ ఆర్.శ్రీనివాసులును అందించారు. కార్యక్రమంలో ఎపి గ్రామ సర్వేయర్లు సంఘం నుండి మండల ప్రతినిధులు ఎ.వివేక్, శ్రీహరి, అశోక్ కుమార్, కావలి, జలదంకి, బోగోలు మండలాలు నుండి గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సర్వేయర్లు

బాలికల హాస్టల్‌లో సమస్యల తిష్ట

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రం లోని బాలికల వసతి గృహాన్ని జనసేన మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల మంగళవారం సందర్శించారు. వసతి గృహంలో సమస్యలు తిష్ట వేయడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బాలికలు స్నానపు గదులకు, బాత్రూములకు తలుపులు, గదులకు కిటికలు లేక అవస్థలు పడుతున్నారని, కనీసం నీటి సదుపాయం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ వసతి ఉన్న చేతి పంపు వాడుతున్నారు. గదుల్లో అక్కడక్కడా పెచ్చులు ఊడిపడిపోతున్నాయి. వసతి గృహం అపరిశుభ్రంగా ఉందన్నారు. వసతి గృహంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థినీలు చదువుతున్నారని తెలిపారు. వర్షాకాలం రానుండడంతో దోమలు బెడద ఎక్కువగా ఉంటుందన్నారు. సంక్షేమ వసతి గృహాలపై అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే అని అన్నారు. అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

ప్రజాశక్తి-సంగం

ఎంపిడిఒ షాలెట్, తహశీల్దార్ సోమ్లా నాయక్‌లను కలిసి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల సచివాలయం ఉద్యోగులు వారికి వినతిపత్రాలు అందజేశారు. తమకు స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి.. సర్వీస్ రూల్స్ అమలు చేసిన తరువాతనే బదిలీలు నిర్వహించాలని కోరారు. బదిలీల ప్రక్రియ సీనియారిటీ ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సచివాలయ ఉద్యోగులను సొంత మండలాల్లో పనిచేసేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రేషలైజేషన్ పూర్తైన తర్వాతనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలంలోని అన్నిశాఖల సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు కూటమి, టిడిపి నాయకులు మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయుడు సహకారంతో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు సాగుతున్నారని వారు తెలిపారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.4,36,63,040 సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారన్నారు. 33మంది లబ్దిదారులకు రూ.32,29,298 సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సిఎం సహాయనిధి లబ్దిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సిఎం సహాయనిధి ద్వారా లబ్దిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో సిఎం సహాయనిధి పంపిణీలో కావ్య కృష్ణారెడ్డి రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపారని, అందుకు ఎంఎల్ఎకు తమ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబురావు, మాలేపాటి నాగేశ్వరరావు, ఆవుల రామకృష్ణ, పొట్లూరు శ్రీనివాసులు, వల్లేరి వెంకట కిరణ్‌కుమార్, బిజెపి నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జనసేన పార్టీ నాయకులు పొబ్బా సాయివిఠల్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న టిడిపి నేతలు

రేషన్ డీలర్లతో సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో తహశీల్దార్ శ్రీనివాసులు రెడ్డి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ జూలైకు సంబంధించి రేషన్ పంపిణీని సజావుగా నిర్వహించాలని డీలర్లని ఆదేశించామని, 65 సంవత్సరాల పైబడిన వారు, దివ్యాంగులు, మంచానికే పరితమైన వ్యాధిగ్రస్తులకు జూలైకు నుండి రేషన్‌ను 26వ తేదీకి నుండి 30వ తేదీ వరకు వారి ఇంటి వద్దకే వెళ్లి సరుకులను పంపిణీ చేయాలని, ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. మండలంలోని ప్రతి రేషన్ షాప్ డీలర్లు జులై 1వ తేదీ నుండి జరిగే నిత్యావసర సరుకులు పంపిణీ ప్రతిఒక్క రేషన్ డీలర్ ప్రభుత్వం నిర్దేశించిన సమయం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సరుకులను అందించాలని తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్న రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకుల పంపిణీని నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించామని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దారు విజయమ్మ, డిప్యూటీ తహశీల్దారు, భరత్, కార్యాలయపు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులు

ఎంపిడిఒ కార్యాలయంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయాన్ని మంగళవారం జెడ్‌పి సిఇఒ మోహన్ రావు సందర్శించారు. కార్యాలయంలో రికార్డులు పరిశీలించి, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, శానిటైజేషన్ పనులు తదితర అంశాలపై ఎంపిడిఒ షాలెట్‌తో సమీక్షించారు. జిల్లాలో 15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో యోగాంధ్ర డే విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగులు వెబ్‌ఆప్షన్ ద్వారా బదిలీలు పెట్టుకుంటున్నారని తెలిపారు.

విద్యాసామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ వారు పేదవిద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందని ఎంఇఒ దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక మండలం లోని దామరమడుగు పంచాయతీ ఆర్ఆర్ నగర్ ఎంపిపి స్కూల్లో సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో 83 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్‌లు, పెన్నులు, పెన్సిళ్ల మంగళవారం పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపడం వల్ల చదువు పట్ల శ్రద్ధ పెరిగి ఉన్నత స్థాయికి చేరుతారన్నారు. ముఖ్యమంత్రి తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థికి వారి అకౌంట్లో నగదును జమ చేయడమే కాకుండా మధ్యాహ్న భోజన పథకం, యూనిఫారం, బూట్లు, పుస్తకాలను ఇస్తున్నట్లు తెలిపారు. సొసైటీ సభ్యులు పఠాన్ రహమతుల్లా రబ్బాని, షేక్ షబ్బీర్, పాఠశాల ఉపాధ్యాయులు కాకి శ్రీనివాసరావు, వరలక్ష్మి, షేక్.రసూల్ బేగం, రమాదేవి, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

ప్రపంచ రక్తదాతల దినోత్సవాల సందర్భంగా కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక పోటీలను జయప్రదం చేయాలని ఆర్‌డిఒ, కావలి రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం సాంస్కృతిక పోటీల కరపత్రాలను ఆర్‌డిఒ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ విద్యార్థులలో స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంచేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో కావలి పట్టణం, పరిసర ప్రాంతాలలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల నుండి ప్రాతినిధ్యం ఉండేలా ప్రధానోపాధ్యాయులు, యాజమాన్యాలు శ్రద్ధ వహించాలని, పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇస్తామని వివరించారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పోటీల వివరాలను తెలుపుతూ, లలిత సంగీతం, బృందగానం, నృత్యం, గ్రూపు డాన్స్, చిత్రలేఖనం (పోస్టర్ డిజైన్), లఘు నాటిక (స్కిట్)లలో పోటీలు నిర్వహిస్తున్నామని, రక్తదానం ప్రాముఖ్యత అనే అంశం పైనే ప్రదర్శనలు ఉండాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ యం హరిప్రసాద్, జిల్లా రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, కావలి శాఖ కోశాధికారి ఆరికట్ల మధు సూదన్ రావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పామూరు శ్రీధర్, గొట్టిపాటి మనోరమ, ఓరుగంటి వెంకటేశ్వర్లు, డాక్టర్ టి రమ్య, కార్యదర్శి బి యస్ ప్రసాద్, జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ, ఇతర సభ్యులు

IN THE COURT OF 1ST ADDTIONAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S. No. 960/2022

State Bank of India, ADB Branch, Morrispet, Tenali. rep by its Branch Manager .....Plaintiff

Vs

Bijili Srini Gandhi .... Defendant

To,

Defendant : Bijili Srini Gandhi, S/o Damodaram, Hindu, Employee, R/o D.No. 408-B, Western Colony, Bitragunta, Western Colony Church Road, Bogole Mandal, Sri Potti Sreeramulu Nellore District.

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టుద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు పంపమని ది. 8-7-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. కావున సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ అడ్వకేటు గారి ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 8-7-2025

వై.కృష్ణజ్యోతి,
వాది తరపు అడ్వకేటు,
తెనాలి.
సెల్ : **9032563589**

In The Court of The III Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 75 / 2023

M/s. Canara Bank, (e-Syndicate Bank) Rep.by its **Chief Manager,** Main Branch, Brindavanam, Nellore City, SPSR Nellore District. - Plaintiff

Vs

1. Chilakuri Penchala Prasad Rao
2. Sk.Shafiuddin - Defendants

Notice

D1. **Chilakuri Penchala Prasad Rao,** S/o **Sreeramulu,** R/o D.No.26-2-1787, Vedayapalem, Nellore City, SPSR Nellore District.

D2. **Sk. Shafiuddin,** S/o **Sk. Shumshuddin,** R/o. D.No.21/273/1, Janda Veedhi, Near Masjid, Chinnabazar, Nellore City, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీ మీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే31-07-2025** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.చందన, B.Com., B.L.,
యం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు న్యాయవాదులు, నెల్లూరు.